తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
గురువారం 22, ఆగస్టు 2024



## సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా...
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707







## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం
# భూ సేకరణ ప్రారంభించండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రెండు పార్ట్‌ల్లో ప్రగతిపై రోజువారీ సమీక్ష చేయాలి
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నార పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు.
ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు%ా% ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు.భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–ఆమన్‌గల్–షాద్ నగర్–చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి%ా% సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ

## నలభై ఐదేళ్ల తర్వాత పోలాండ్ లో పర్యటించనున్న
# తొలి భారత ప్రధానిగా మోదీ

- ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంచే పర్యటనగా అభివర్ణన
- పోలెండ్‌లో మోడీ తొలి పర్యటన
- 45 ఏళ్లలో భారత ప్రధాని తొలి పోలెండ్ సందర్శన
- తదుపరి ఉక్రెయిన్‌కు వెళ్లనున్న ప్రధాని మోదీ



వార్సా: ప్రధాని నరేంద్ర మోడీ రెండు దేశాల పర్యటన తొలి ఘట్టంలో బుధవారం పోలెండ్ రాజధాని వార్సా చేరుకున్నారు. ఆయన ఆ తరువాత ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు వెళతారు. కాగా, పోలెండ్‌లో తన తొలి పర్యటన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి ఊపు ఇస్తుందని, రెండు దేశాల ప్రజలకు ప్రయోజనకరమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పోలెండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుదాతో భేటీ అయ్యే ప్రధాని మోడీ పోలెండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. పోలెండ్ రాజధానిలో వివిధ కార్యక్రమాల కోసం తాను ఎదురుచూస్తున్నట్లు మోడీ తెలియజేశారు. 'పోలెండ్‌లో దిగాను. ఇక్కడ వివిధ కార్యక్రమాల కోసం ఎదురుచూస్తున్నా.ఈ పర్యటన భారత్ పోలెండ్ స్నేహానికి ఊపు ఇస్తుంది, మన దేశాల ప్రజలకు ప్రయోజనకరం అవుతుంది' అని మోడీ వార్సా మిలిటరీ విమానాశ్రయంలో దిగిన వెంటనే 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. పోలెండ్‌లో ప్రధాని మోడీ పర్యటన గడచిన 45 ఏళ్లలో ఒక భారత ప్రధాని తొలి పర్యటన అవుతోంది. ప్రధాని మోడీ హోటల్ చేరుకున్నప్పుడు పోలెండ్‌లోని భారతీయ సమాజం సభ్యులు సాదర స్వాగతం పలికారు. అక్కడ పోలిష్, భారతీయ కళాకారులు గుజరాతీ సంప్రదాయ నృత్యం ప్రదర్శించారు. 'మనం దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయంలో నా పోలెండ్ పర్యటన చోటు చేసుకుంటున్నది. మధ్య యూరప్‌లో కీలక ఆర్థిక భాగస్వామి పోలెండ్' అని మోడీ బుధవారం తాను ఢిల్లీ నుంచి బయలుదేరడానికి ముందు ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రజాస్వామ్యం, బహుళపక్ష వాదం పట్ల మా పరస్పర నిబద్ధత మా భాగస్వామ్యానికి మరింత బలం చేకూరుస్తుంది.మా భాగస్వామ్యం పురోగతికి నా మిత్రుడు ప్రధాని డొనాల్డ్ టస్క్, అధ్యక్షుడు ఆండ్రెజ్ దుదాతో సమావేశం కోసం ఎదురుచూస్తున్నా' అని మోడీ తెలియజేశారు. తన రెండు రోజుల పర్యటనలో పోలిష్ నాయకత్వంతో ప్రధాని మోడీ చర్చలు వివిధ అంశాలపై ఉన్నత స్థాయిలో అభిప్రాయాల మార్పిడికి ఉభయ పక్షాలకు వీలు కల్పిస్తుంది, అది ఒక విధంగా అసలైన 'ప్రయోజనకర అభిప్రాయాల మార్పిడి' అని పోలెండ్‌లోని భారత రాయబారి నగ్మా మొహమద్ మల్లిక్ వార్సాలో 'పిటిఐ' వీడియోస్‌తో చెప్పారు. మోదీ వార్సా నుంచి కీవ్‌కు వెళతారు. ఉక్రెయిన్ 1991లో స్వతంత్ర దేశమైనప్పటి నుంచి ఆ దేశానికి ఒక భారత ప్రధాని జరపనున్న తొలి పర్యటన అవుతుంది.'పోలెండ్ నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఆహ్వానంపై ఉక్రెయిన్‌ను సందర్శించనున్నాను. ఉక్రెయిన్‌కు ఇది ఒక భారత ప్రధాని తొలి పర్యటన' అని మోడీ తెలిపారు. 'ద్వైపాక్షిక సహకారం పటిష్ఠతపై అధ్యక్షుడు జెలెన్‌స్కీతో గత సంభాషణలపై ముందుగు సాగేందుకు,

# అచ్యుతాపురం సెజ్‌లో రియాక్టర్ పేలి 16 మంది మృతి

-ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్డ్ సైన్స్‌లో పేలుడు
-మధ్యాహ్నం లంచ్ సమయంలో పేలిన రియాక్టర్
-ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




**అనకాపల్లి :** ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాంబిల్లి మండలం అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో మధ్యాహ్నం రియాక్టర్ పేలింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 16మృతిమంది చెందారు. యాభై మంది వరకు గాయపడ్డారు. ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వందలాది మంది పని చేస్తున్నారు.మధ్యాహ్నం లంచ్ సమయంలో ఒకటిన్నర గంటలకు భారీ


మిగతా 2లో


## కేసీఆర్ పాలనలాగే రేవంత్ రెడ్డి
# పాలన సాగుతోంది



**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి పాలన కేసీఆర్ పాలనలాగే సాగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు చెప్పినట్లుగా రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. ఎన్నికల హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. రుణమాఫీని సీఎం అంతా గందరగోళంగా మార్చివేశారన్నారు. దేవుళ్లపై ఒట్లు వేసి మరీ మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడమే తమ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారంలోకి


మిగతా 2లో


# ఫామ్ హౌజ్‌లు లేవు..



- రేవంత్, పొంగులేటి, కేవీపీ, పట్నం, గుత్తా, లతో పలువురు కాంగ్రెస్ నేతలకే ఫామ్ హౌజ్ లు ముందు వాటి సంగతి చూడండి
- రుణమాఫీ గోరంత చేసి కొండంత డబ్బా కొట్టుకుంటున్నారు
- రైతులకు న్యాయ చేసేందుకు రేపటి నుంచి ధర్నాలు

**హైదరాబాద్ :** నాకు ఫామ్ హౌజ్ లు లేవని తేల్చి చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తన పేరుతో ఎలాంటి ఫామ్ హౌజ్ లేదని.. తెలిసిన మిత్రుడిది లీజుకు తీసుకున్నానని క్లారిటీ ఇచ్చారు. అది ఒకవేళ బఫర్ జోన్‌లో ఉంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఫామ్ హౌజ్ ఎక్కడుందో తాను చూపిస్తానన్నారు. పొంగులేటి, కేవీపీ, పట్నం మహేందర్‌రెడ్డి.. గుత్తా, రేవంత్‌రెడ్డికి ఫామ్‌హౌస్‌లు ఉన్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లిమిట్స్‌లో ఉందని, ఇప్పటికే ఆయన సోదరుడు అక్కడే ఉంటున్నారని గుర్తు చేశారు.ైతుల రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని, అందుకు మంత్రుల మాటలే సాక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో తెలంగాణ రైతులకు టోపీ పెట్టారన్నారు. రుణమాఫీ


మిగతా 2లో

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి

రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్‌మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్‌పూర్–విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల్లో నుంచి రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ – మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. నాగ్‌పూర్ – విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్‌లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వల్ల రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. %ఆర్మూర్ – జగిత్యాల – మంచిర్యాల, విజయవాడ – నాగ్‌పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన సీఎం అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు శేషాద్రి, మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌజ్‌లు లేవు..

పచ్చి బూటకమనేది అర్థమవుతోందంటూ రవ్వంత చేసి కొండంత డబ్బా కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో వాళ్లలో వాళ్లకే సమన్వయం లేనట్లుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి, మంత్రులు తలోమాట చెబుతున్నారని వివరించారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందన్నారు.. రుణమాఫీతో మరోసారి అబద్ధాల ముఖ్యమంత్రి నిజస్వరూపం బయటపడిందన్నారు కేటీఆర్. తమ పార్టీ పేరు భారత రాష్ట్ర సమితే కాదు.. భారత రైతు సమితి కూడా అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రుణమాఫీ విషయంలో ప్రభుత్వం స్పందించి ఎప్పటిలోగా ప్రక్రియను పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పూర్తిగా రుణమాఫీ కాలేదని ఆరోపించారు. కోస్గి ఉమ్మడి మండలంలో 20,239 రైతు ఖాతాలున్నాయని, అందులో కేవలం 8,527 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని జాబితాను కేటీఆర్ చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగకపోవడంతో తెలంగాణ రైతాంగం రగిలిపోతోందన్నారు. మోసం చేసిన రేవంత్ తక్షణం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక రైతులకు న్యాయం చేసేందుకు రేపు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నా చేపడతామని కేటీఆర్ అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడారని.. అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేస్తామన్నారు.. రుణమాఫీ ఆందోళనలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, బజారు భాష, చిల్లర భాషతో తాము పక్కదారి పట్టబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) ఆరోపించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీ %హాశ్ఖిఅ ఝఱఅజవతీ% కాదని.. రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రూ. 2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ%ా% మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ. 31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..? లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. రేపు అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలి. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పచ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ. 7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు. జన్వాడ ఫామ్‌హౌజ్ వ్యవహారం నేపథ్యంలో తనకు ఫామ్‌హౌజ్ లేదని.. మిత్రుడి ఫామ్‌హౌజ్ లీజుకు తీసుకున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే నేనే కూల్చేయిస్తా. కాంగ్రెస్ మంత్రుల ఫామ్‌హౌజ్‌లే ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయి. వీ6 వివేక్ ఫామ్‌హౌజ్ కూడా నీళ్లలోనే ఉంది. మంత్రుల ఫామ్‌హౌజ్‌ల నుంచే కూల్చివేతలు ప్రారంభిద్దామని కేటీఆర్ సూచించారు.

# కేసీఆర్ పాలనలాగే రేవంత్ రెడ్డి పాలన సాగుతోంది

రావాలని ప్రజలే కోరుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్‌గా ఘనంగా నిర్వహిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల స్ఫూర్తితో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమి కొట్టాలన్నారు. బీజేపీ కేడర్ బేస్డ్ పార్టీ అని, వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నాంపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలందరూ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీ బీజేపీ అని తెలిపారు. %పార్టీ మరింత బలపడేందుకు సభ్యత్వ నమోదు చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త వంద మందిని సభ్యులుగా చేర్పించాలని కోరారు. సభ్యత్వ నమోదును ఒక ఉద్యమంలాగా చేయాలని పిలుపునిచ్చారు. %తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, దీనికి సభ్యత్వం కీలకమని తెలిపారు. ఆన్ లైన్ సభ్యత్వం తీసుకోవాలని నిర్ణయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 77లక్షల ఓట్లు వచ్చాయని చెప్పారు. వేలాది బూత్ లలో బీజేపీ నంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటికి తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్రంలో 50శాతం కూడా రుణమాఫీ జరగలేదని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీపై వాస్తవ పరిస్థితులు బయట పెట్టాలని, లేకుంటే ఆ వివరాలు బీజేపీయే బయట పెడుతుందన్నారు. ఏ గ్రామంలో రుణమాఫీ పూర్తిగా కాలేదని చెప్పారు. ఒక వైపు సభ్యత్వం చేస్తూనే రైతుల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు.

# అచ్యుతాపురం సెజ్‌లో రియాక్టర్ పేలి16 మంది మృతి

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురంఫార్మా సెజ్లో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటి వరకు16 మృతి చెందారు. మరో 50మందికి పైగాగాయపడ్డారు. పేలుడు సంభవించింది. మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టంగా పొగ అలుముకుంది. దీంతో కార్మికులు భయంతో పరుగులు పెట్టారు. భారీ శబ్దం రావడంతో ఏం జరిగిందో తెలియక సమీప గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. పేలుడు ధాటికి పరిశ్రమలోని మొదటి అంతస్తు శ్లాబ్ కూలిపోయింది. ఫార్మా సెజ్‌లోని అగ్నిమాపక యంత్రంతో పాటు మరో పదకొండు ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపు చేశాయి. మూడో అంతస్తులోని కార్మికులను క్రేన్ సాయంతో బయటకు తీసుకువచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఈ పరిశ్రమలో 300 మంది కార్మికులు ఉన్నట్లుగా తెలుస్తోంది. శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లుగా భావిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కలెక్టర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్యపెరిగే అవకాశముందని భావిస్తున్నారు. అచ్యుతాపురంఫార్మా సెజ్లోని ఎసెన్షియా అడ్వాన్సుడ్ సైన్స్ ప్రైవేట్లిమిటెడ్లో వందల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది పనిచేస్తున్నారు. భోజన విరామ సమయం మధ్యాహ్నం 1:30ప్రాంతంలో ఈ భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. దట్టంగా పొగ అలుముకొని ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కార్మికులు ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. భారీ శబ్దంతో సమీప గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఫార్మా సెజ్ లోని అగ్నిమాపక యంత్రం సహా చుట్టుపక్కల నుంచి మరో 11 యంత్రాలు వచ్చి మంటలను అదుపు చేశాయి. క్షతగాత్రులను చికిత్స కోసం అనకాపల్లిలోని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో ఐదుగురు 60 శాతానికి పైగా కాలిన గాయాలతో ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో మరికొందరు పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో దాదాపు 300 మంది కార్మికులు ఉన్నట్టు సమాచారం. రియాక్టర్ పేలుడు ధాటికి పరిశ్రమలోని మొదటి అంతస్తు శ్లాబు కూలిపోయిందని, శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్టు కార్మికులు చెబుతున్నారు. మూడో అంతస్తులో చిక్కుకున్న కార్మికులను క్రేన్ సాయంతో బయటకు తీసుకొచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బందితో ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరుస ప్రమాదాలపై స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని బితుకు బితుకు అంటున్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు దృష్ట్యా చాలా ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం కూడా జరగడంతో తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నారు. పరిశ్రమల సేఫ్టీ నిర్లక్ష్యంతో తరచూ ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలలో కార్మికులు మృత్యువాత పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో అనేకమార్లు పలు పరిశ్రమలో ప్రమాదాలు జరిగిన అటు ప్రభుత్వాలు గాని ఇటు సంస్థ యజమాన్యాలు కానీ పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఘటన స్థలానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ వెళ్లి పరిశీలించారు. సహాయ చర్యలను ముమ్మరం చేశారు.

## నలభై ఐదేళ్ల తర్వాత పోలాండ్ లో పర్యటించనున్న తొలి భారత ప్రధానిగా మోదీ

ఉక్రెయిన్ ప్రస్తుత వివాదం శాంతియుత పరిష్కారంపై అభిప్రాయాలు పంచుకునేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను' అని ఆయన తెలిపారు. 'ఒక మిత్రునిగా, భాగస్వామిగా ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు సత్వరం తిరిగి నెలకొనగలవని ఆశిస్తున్నాం' అని మోదీ తెలియజేశారు. రెండు దేశాలతో విస్తృత సంబంధాల కొనసాగింపునకు, మున్ముందు సుదృఢమైన, మరింత చైతన్యవంతమైన సంబంధాలకు వేదిక సృష్టికి తన వార్సా, కీవ్ పర్యటన దోహదం చేస్తుందని దృఢంగా నమ్ముతున్నానని మోదీ తెలిపారు. కాగా, ప్రధాని మోదీ పోలెండ్ నుంచి కీవ్‌కు 'రైల్ ఫోర్స్ వన్' రైలులో ప్రయాణిస్తారు. ఇందుకు సుమారు పది గంటలు పడుతుంది. ఆయన తిరుగు ప్రయాణం వ్యవధి కూడా అంతే ఉంటుంది. మాస్కోకు తన అత్యున్నత స్థాయి పర్యటన తరువాత సుమారు ఆరు వారాలకు మోదీ కీవ్ సందర్శిస్తున్నారు. మోదీ మాస్కో పర్యటన యుఎస్ నుంచి, దాని పాశ్చాత్య మిత్ర దేశాలు కొన్నిటి నుంచి విమర్శలకు దారి తీసింది. ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణను భారత్ ఇంత వరకు ఖండించలేదు. చర్చలు, దౌత్యమార్గం ద్వారా వివాదం పరిష్కారానికి భారత్ పిలుపు ఇస్తున్నది.

## ఆ ఫామ్ హౌజ్ కూల్చొద్దు హైకోర్టులో రిట్

### హైకోర్టును ఆశ్రయించిన బిఆర్ఎస్ నేత

### విచారణకు స్వీకరించిన హైకోర్టు

### ఎఫ్‌టీఎల్ పరిధిలో తన ఫాంహౌస్ లేదని వాదన

హైదరాబాద్: జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బిఆర్ఎస్ నేత, యజమాని ప్రదీప్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, శంకర్‌పల్లి తహసీల్దార్, చీఫ్ ఇంజినీర్‌ను చేర్చారు. ఉస్మాన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో తన ఫాంహౌస్, పొలం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. "ఈ నెల 14న నా ఫాంహౌస్‌ను నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఫాంహౌస్ లేదని ఆధారాలు చూపించాను. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మాణం ఉందని అధికారులు వాదించారు. 2019లో ఫాంహౌస్‌ను కొనుగోలు చేశాను. రాజకీయ కారణాలతో నా ఆస్తికి నష్టం చేయాలని చూస్తున్నారు" అని ప్రదీప్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టనుంది. జన్వాడ ఫామ్ హౌస్ కూల్చవద్దని ప్రవీణ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. హైడ్రాకు ఉన్న పరిమితుల గురించి చెప్పాలని ఏఏజీకి హైకోర్టు సూచించింది. ఇది స్వయంప్రతిపత్తిగల సంస్థ అని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నించింది. నిర్మాణం జరిగిన 15 %–% 20 ఏళ్ల తర్వాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలని కూల్చి వేయడమేమిటని హైకోర్టు ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా ఏర్పాటైందని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ప్రవీణ్ రెడ్డి వేసిన పిటిషన్ విచారణార్హమైనది కాదన్నారు. ఈ ఫామ్ హౌస్ జీవో 111లోకి వస్తుందని తెలిపారు. జీవో 111 పరిధిలోని భూములు, ఫామ్ హౌస్‌లను నీటి పారుదల శాఖ చూస్తోందన్నారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు మాత్రం లేదని ఏఏజీ తెలిపారు.

## ఉత్తరాదిలో బంద్ ఎఫెక్ట్ ఎపి,తెలంగాణలో స్పందన నిల్

### ఉత్తరాదిలో కొన్ని చోట్ల ఘర్షణలు

### మరికొన్ని ప్రాంతాలలో అరెస్ట్ లు

న్యూ ఢిల్లీ : ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఇవాళ బంద్ కొనసాగుతోంది. అయితే ఈ బంద్ ప్రభావం కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కనిపించగా, మిగిలిన ప్రాంతాలలో జనజీవనం యదావిధిగా కొనసాగుతున్నది.. ఇక బంద్ సందర్భంగా పలుచోట్ల ఆందోళనకారులు రైళ్ల రాకపోకలను సైతం అడ్డుకున్నారు. జాతీయ రహదారులపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఫలితంగా తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. కాగా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తీర్పుఇచ్చింది సుప్రీం కోర్టు. కాలేజీలు, ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అత్యున్నత న్యాయం స్పష్టం చేసింది. దీన్ని నిరసిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి నాయకులు ఇవాళ భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై రాష్ట్రాలు ముందుకు వెళ్లకూడదంటూ డిమాండ్ చేస్తోన్నారు. రిజర్వేషన్లల్లో ఇప్పుడు ఉన్న కోటాను యథాతథంగా కొనసాగించాలన్నారు. ఇందులో ఎలాంటి మార్పులూ చేయకూడదని మాల సామాజిక వర్గానికి చెందిన శ్రేణులు పట్టుబట్టారు. ఉత్తరాది రాష్ట్రాలపై భారత్ బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో నిరసనకారులు వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ఆందోళన నిర్వహిస్తోన్నారు. అలాగే, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బిహార్‌లోని జెహానాబాద్‌లో నిరసనకారులు భారీ సంఖ్యలో రోడ్లపైకి వచ్చి బైఠాయించారు. ఫలితంగా పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మాల సామాజిక వర్గం నేతలను నిలువరించడంలో పోలీసులు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.. దీంతో రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి నాయకులు, ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేయడానికి ట్రై చేశారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఇక, పోలీసులతో మాల సామాజిక వర్గం నేతలు వాగ్వివాదానికి దిగారు. ఈ బంద్‌కు భీమ్ సేన్ ఆర్మీ, జైభీమ్ సంఘాలు సంఘీభావాన్ని ప్రకటించాయి. దేశ రాజధాని ఢిల్లీలోనూ అంతంత మాత్రంగానే భారత్ బంద్ ప్రభావం కనిపిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు.. కొన్ని గ్రామాలలో నిరనలు కొనసాగాయి. బంద్ ఎక్కడ జరగలేదు.. అన్ని కార్యాలయాలు, విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగాయి..

### బద్లాపూర్‌లో 72 మంది అరెస్టు.. ఇంటర్నెట్ సేవల నిలిపివేత

ఠాణె : మహారాష్ట్ర ఠాణె జిల్లాలోని బద్లాపూర్‌లో ఇద్దరు కిండర్‌గార్టెన్ బాలికలపై లైం గిక అత్యాచారంపై పెద్దఎత్తున నిరసనల నేపథ్యంలో పట్టణంలో బుధవారం ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేసినట్లు, చాలా వరకు పాఠశాలలను మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం బద్లాపూర్‌లో రైల్వే స్టేషన్‌లోను, ఇతర ప్రాంతాల్లోను రా ళ్లు రువ్విన సంఘటనల్లో కనీసం 17 మంది నగర పోలీస్ సిబ్బంది, ఎనిమిది మంది రై ల్వే పోలీసులు గాయపడినట్లు, దౌర్జన్యకాం డ సందర్భంగా 72మంది వ్యక్తులను దర్యా ప్తు అధికారులు అరెస్టు చేసినట్లు వారు తెలియజేశారు. అధికారుల సమాచారం ప్రకా రం, పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. పట్టణంలో పరిస్థితి క్రమంగా మామూలు స్థాయికి చేరుకుంటున్నది. క్రితం వారం పాఠశాల వాష్‌రూమ్‌లో ఇద్దరు బాలికలపై పాఠశాల స్వీపర్ లైంగిక అత్యాచారం జరిపాడన్న ఆరోపణ నేపథ్యంలో వేలాది మంది నిరసనకారులు స్టేషన్‌లో రైలు పట్టాలను ఆక్రమించుకుని, పాఠశాల భవనంలో విధ్వంసం సృష్టించిన తరువాత మంగళవారం మొత్తం బద్లాపూర్ పట్టణం దాదాపుగా స్తంభించిపోయింది. లైంగిక అత్యాచా రం ఘటనపై నిరసనకారులు పోలీస్ సిబ్బందిపై రాళ్లు రువ్వి, పాఠశాల భవనంలో విధ్వంస కాండకు పాల్పడ్డారు.

# సిఐఎస్ఎఫ్ అధీనంలో కెజి కర్ ఆస్పత్రి

కోల్‌కతా: ఆర్‌జి కర్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో సిఐఎస్‌ఎఫ్ మోహరింపునకు సుప్రీం కోర్టు ఆదేశించిన మరునాడు కేంద్ర పారా మిలిటరీ దళ బృందం ఒకటి బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైద్య కళాశాల, ఆసుపత్రిని సందర్శించి, భద్రత ఏర్పాట్లను తనిఖీ చేసింది. ఒక సీనియర్ అధికారి నేతృత్వం లో కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సిఐఎస్ఎఫ్) బృందం బుధవారం ఉదయం ఆసుపత్రికి చేరుకున్నది. భద్రత ఏర్పాట్ల గురించి వారు స్థానిక పోలీసులతోను, ఆసుపత్రి అధికారులతోను మాట్లాడినట్లు అధికారి ఒకరు తెలిపారు. హత్యాచారానికి గురైనట్లుగా భావిస్తున్న ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ మృతదేహం ఈ నెల 9న కర్ వైద్య కళాశాల, ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో కనిపించడం దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు దారి తీసింది. ఈ కేసు సందర్భంగా ఒక సివిక్ వాలంటీర్‌ను ఆ మరునాడు అరెస్టు చేశారు. ఒక గుంపు 15న తెల్లవారు జామున కర్ వైద్య కళాశాల, ఆసుపత్రిలోకి ప్రవేశించి మర్జన్సీ విభాగం, నర్సింగ్ కేంద్రం, మందుల స్టోర్‌లలో విధ్వంసకాండకు పాల్పడడమే కాకుండా సిసిటివి కెమెరాలను నాశనం చేశారు. 'సదరు కిరాతక కృత్యం, ఆ దరిమిలా ప్రదర్శనల నేపథ్యంలో శాంతి భద్రతల ఉల్లంఘనను నివారించేందుకు రాష్ట్ర భద్రత బలగాలను రాష్ట్ర ప్రభుత్వం మోహరించవలసి ఉంది. ఆసుపత్రి ఆవరణలో జరిగిన నేరంపై దర్యాప్తు సాగుతున్నందున ప్రభుత్వం ఆ పని చేయవలసిన అగత్యం మరింతగా ఉంది. ఆసుపత్రి ఆవరణలో విధ్వంసకాండ కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సంసిద్ధంగా లేదో మాకు అర్థం కావడం లేదు' అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ఆతరువాత ఆసుపత్రిలో భద్రత బాధ్యతను సిఐఎస్ఎఫ్‌కు అప్పగించింది. ఇది ఇలా ఉండగా, ఆర్‌జి కర్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో క్రితం వారం విధ్వంసకాండ సందర్భంగా తమ అధికారులు ముగ్గురిని కోల్‌కతా పోలీస్ శాఖ సస్పెండ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. సస్పెండైన పోలీస్ సిబ్బందిలో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు కూడా ఉన్నారని వారు తెలిపారు. జన సమూహంఈ నెల 15 తెల్లవారు జామున ఆసుపత్రి ఆవరణలోకి ప్రవేశించి, ఎమర్జన్సీ విభాగం, నర్సింగ్ కేంద్రం, మందుల స్టోర్‌లను ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ సంఘటనపై దర్యాప్తు సాగుతోంది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ వైద్య కళాశాల, ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు సిబిఐ నిజ నిర్ధారణ పరీక్ష నిర్వహించవచ్చు. హత్యాచారానికి గురైన ట్రైనీ మహిళా డాక్టర్ మృతదేహం ఆసుపత్రి సెమినార్ హాల్‌లో కనిపించిన రెండు రోజుల తరువాత రాజీనామా చేసిన సందీప్ ఘోష్ ఇప్పటికే పలు మార్లు దర్యాప్తు నిమిత్తం సిబిఐ అధికారుల ముందు హాజరయ్యారు. 'మా ప్రశ్నలకు హోష్ ఇచ్చిన సమాధానాలు కొన్నిటిలో వ్యత్యాసాలు ఉన్నందున ఆయన సమాధానాలను మరింతగా నిర్ధారించుకోవాలని అనుకుంటు న్నాం. అందువల్ల ఆయనకు నిజ నిర్ధారణ పరీక్ష నిర్వహణ గురించి ఆలోచిస్తున్నాం' అని అధికారి ఒకరు 'పిటిఐ'తో చెప్పారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీపై హత్యాచారంపై దర్యాప్తులో భాగంగా ఘోష్‌ను మంగళవారం కూడా దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారులు గత కొన్ని రోజుల్లో ఘోష్‌కు రకరకాల ప్రశ్నలు వేశారు. డాక్టర్ మృతి వార్త వచ్చి న తరువాత ఆయన ఎలా వ్యవహరించారు, ఆ తరువాత ఎవరిని సంప్రదించారు, ఆమె మృతదేహాన్ని చూసేందుకు సుమారు మూడు గంటలకు పైగా ఆమె తల్లిదండ్రులను ఎందుకు నిరీక్షింపచేశారు అని కూడా సిబిఐ అధికారులు ప్రశ్నించారు. ఆమె మృతదేహం కనిపించిన తరువాత ఆర్‌జి కర్ ఆసుపత్రి సెమినార్ హాల్ పక్క గదుల్లో మార్పులకు అధికారం ఇవ్వడంపై కూడా ఆయనను ప్రశ్నించారు. ఈ కేసులో ప్రమేయానికి గాన అరెస్టయిన సివిక్ వాలంటీర్ సంజయ్ రాయ్‌పై నిజ నిర్ధారణ పరీక్షకు సిబిఐ అంతకు ముందు ఒక స్థానిక కోర్టు నుంచి అనుమతి సంపాదించింది. ఆర్‌జి కర్ వైద్య కళాశాల, ఆసుపత్రి అధిపతిగా తన హ యాంలో మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణకు సంబంధించి ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)తో దర్యాప్తు జరిపించాలని కోరు తూ ఆసుపత్రి మాజీ డిప్యూటీ సూపరింటెండెం ట్ ఒకరు కలకత్తా హైకోర్టును బుధవారం ఆశ్రయించారు. ఘోష్‌పై గల ఆర్థిక అవకతవకల ఆరోపణపై దర్యాప్తునకు ఇడిని ఆదేశించాలని కోరుతూ పిటిషన్ దాఖలుకు మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అఖ్తర్ అలీకి జస్టిస్ రాజర్షి భరద్వాజ్ అనుమతి ఇచ్చారు. తాను 2023లో ఘోష్‌పై పశ్చిమబెంగాల్ ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు అలీ అంతకుముందు తెలియజేశారు.

### మాల మహానాడు యువత అధ్యక్షులు నర్రా మధు కుమార్ ఆధ్వర్యంలో భారత్ బంద్





**పటాన్ చెరువు ఆగస్టు 21 (డైలీ రిపోర్ట్):**ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యంగా విరుద్ధం.ఇది మాల, మాదిగ మధ్య విబేధాలు పెంచేలాగా తీర్పు ఉందని.డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ఇది కాదు అని, సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు సవరించాలి అని.. మాల మహానాడు అధ్యక్షులు మంత్రి నర్సిమయ్య పిలుపు మేరకు, యువత అధ్యక్షులు నర్రా మధు కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణంలో భారత్ బంద్ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సి నాగేశ్వర్ రావు , బేకు యాదయ్య , మురళి కృష్ణ, బాల నర్సింహా,సాయి, సతీష్, రాజు,సురేందర్, వివేక్ పాల్గొన్నారు.

### పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల ఆగస్టు 21(డైలీ రిపోర్ట్):**నియోజకవర్గంలో పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామంలో శ్రీ కళ్యాణ సీతారామ స్వామి దేవాలయం జీర్ణోద్ధారణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200కు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు, 100కు పైగా మసీదులు, చర్చిలు నిర్మించి ప్రతి ఒక్కరిలో దైవచింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, షేక్ హుస్సేన్, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయానికి లక్ష రూపాయల విరాళం



**సంగారెడ్డి ఆగస్టు 21 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి మండలం కులబ్ గూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అమీరోద్దీన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సజీదా బేగం లక్ష రూపాయల విరాళం అందజేశారు. బుధవారం నాడు గ్రామ పెద్దలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అమీర్ ఆలీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సజీదా బేగం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆశం ఆలీ, మాజీ వార్డు సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన



**శంకర్‌పల్లి: ఆగస్టు 21: (డైలీ రిపోర్ట్):** చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేశం బుధవారం సిబ్బందితో కలిసి ఐబీఎస్ కాలేజీ దొంతాన్ పల్లి దగ్గర ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మైనర్లకు వాహనం ఇస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ట్రిపుల్, మొబైల్ డ్రైవింగ్, ట్రాఫిక్ ఉల్లంఘనల కారణంగా జరిగే దుష్ఫలితాల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం :బీఎస్పీ

**సిద్దిపేట అర్బన్ బుధవారం, 21** ఎస్సీ ఎస్టీ సంఘాలు బుధవారం రోజు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ మొదలుకొని కొత్త బస్టాండ్ హౌసింగ్ బోర్డ్ విక్టరీ చౌరస్తా కమాన్ రోడ్ లో బైక్ లపై తిరుగుతూ బందును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శులు జక్కుల వెంకట్ లింగంపల్లి యాదగిరి గారు మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు గౌరవనీయులైన బెహెన్జీ మాయావతి ఉప వర్గీకరణ పై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని పునర్ సమీక్ష చేయాలని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీలలో క్రిమిలేయర్ ను అమలు చేయవద్దని బీసీలలో క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ఎస్సీ ఎస్టీల ఉప వర్గీకరణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారాలు కట్టబెట్టడం అన్యాయమని అదే విధంగా



సుప్రీంకోర్టు తీర్పును పునర్ సమీక్ష చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. సుప్రీం తీర్పు రాజ్యాంగ విరుద్ధమని పార్లమెంట్లో చర్చ పెట్టకుండా కోర్టులచే చెప్పించడం సరికాదని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ అసెంబ్లీ



ఉపాధ్యక్షుడు పంగబాబు, ప్రధాన కార్యదర్శి మహేష్, నంగునూరు అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు కర్రె హరికిరణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్







**కొండాపూర్ ఆగస్టు 21(డైలీ రిపోర్ట్):**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 100 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్ కి రెఫర్ చేసి కావాల్సిన



ట్రీట్మెంట్ అధిస్తాము. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ డా మౌనిక , డా హరిత పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి వార్డ్ మెంబెర్ సత్యన్నారాయణ గ్రామ పంచాయతీ సెక్రటరీ నౌషాద్ ఫాతిమా గారు , హాస్పిటల్ సిబ్బంది రాములమ్మ , రిదాయ్ , చౌలదీప్ , ప్రభుదాస్ , మోహన్ సమేల్ తదితరులు పాల్గొన్నారు

# కాలుష్య జలాలతో మూగజీవాల మృతి

### మూగజీవాల కళేబరాలతో సనత్ నగర్ పిసిబి కేంద్ర కార్యాలయం ఎదుట ధర్నా

**పటాన్ చెరువు ఆగస్టు 21(డైలీ రిపోర్ట్):**
కాలుష్య జలాలతో పాడి పశువులు మృతి చెంది తమ జీవనాధారం కోల్పోతున్నామంటూ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాయపల్లి గ్రామ ప్రజలు హైదరాబాద్ లోని సనత్ నగర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. రెండు రోజుల క్రితం కిస్టాయిపల్లి గ్రామానికి చెందిన భాశెట్టి సాయికుమార్ కు చెందిన రెండు బర్రెలు కాలుష్య జలాలు తాగి మృతి చెందాయి. ఇందుకు కారణమైన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం మధ్యాహ్నం బర్రెల



కళేబరాలతో సనత్ నగర్ లోని పిసిబి కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. కాలుష్య జలాలతో గత వారం రోజులుగా ఏడు పశువులు మృతి చెందడం జరిగిందని వాపోయారు. పశువుల తో పాటు చెరువులలో పెంచుతున్న చేపలు సైతం మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు తమ భర్త జలాలను స్థానిక చెరువుల్లోకి విడుదల చేస్తూ భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయని ఆరోపించారు. తాగే నీరు సైతం కాలుష్యంతో నిండిపోతోందని పేర్కొన్నారు. ఈ అంశంపై సంబంధిత కాలుష్య నియంత్రణ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లో మూగజీవాల కళేబరాలతో నిరసన చేపట్టాల్సి వస్తోందని తెలిపారు. విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమల పైన కఠిన చర్యలు తీసుకునేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని గడ్డపోతారం తాజా మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి తెలిపారు.

# ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ ల్లో అక్రమ డొనేషన్ల దందాను అరికట్టాలి

### డొనేషన్ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దోపిడి

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**సంగారెడ్డి ఆగస్టు 21(డైలీ రిపోర్ట్):**ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యాలు పెద్ద ఎత్తున డొనేషన్లు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని, వాటిని అరికట్టాలని,అక్రమంగా డొనేషన్లు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారుబుధవారం నాడు సంగారెడ్డిలో జరిగిన కెవిపిఎస్ కార్యకర్తల సమావేశంలో అతిమేల మాణిక్ మాట్లాడుతూప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ కోట



సీటు కోసం ప్రతి విద్యార్థి నుండి 10 లక్షల నుండి 20 లక్షల వరకు అక్రమంగా డొనేషన్లు, ట్యూషన్ ఫీజు లక్షల్లో వసూలు చేస్తున్నారని. ప్రతి సంవత్సరం 25% ఫీజుల పెంపు, ఇది గాక హాస్టల్ ఫీజు అడ్మిషన్ ఫీజు పేరుతో వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు. అనేక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో కనీస సౌకర్యాలు అరులైన ఫ్యాకల్టీ సరైన ల్యాబ్స్ లేక విద్యార్థులు పెద్ద ఎత్తున నష్టపోతున్న పట్టించుకోని యాజమాన్యాలు అదనపు కోర్సులు అదనపు సెక్షన్ల కోసం ప్రభుత్వం అనుమతులు తీసుకొని పెద్ద ఎత్తున డొనేషన్లు ఫీజులు వసూలు చేస్తున్నారు.. ఇంజనీరింగ్ విద్య పూర్తిగా వ్యాపారమై అయిందని దీంతో పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యా అందని ద్రాక్ష లా అవుతుందని అన్నారు.అక్రమంగా డొనేషన్లు వసూలు చేస్తున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అటువంటి కాలేజీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ మల్లేశం జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయాధికారి రాగమ్మకు ఆత్మీయ వీడ్కోలు



కొత్త వ్యవసాయాధికారి అనురాధకు స్వాగతం



**చేవెళ్ల ఆగస్టు 21 (డైలీ రిపోర్ట్):** మొయినాబాద్ మండల వ్యవసాయాధికారి రాగమ్మ రాజేంద్రనగర్ ఎఫ్పీఓ కు బదిలీ కావటంతో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం హాలులో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.దాదాపు 13సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన రాగమ్మకు ఇతర అధికార యంత్రాంగం,మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్ రత్నం,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త నర్సింహారెడ్డి,బీజేపీ నాయకుడు మోర నర్సింహారెడ్డి సంయుక్తంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సత్కరించారు.అనంతరం ఆమె విధులను కొనియాడారు.తదనంతరం..రాజేంద్రనగర్ నుండి మొయినాబాద్ కు కొత్తగా వచ్చిన మండల వ్యవసాయాధికారి అనురాధను సైతం శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# శంకర్‌పల్లి లో వైభవం ఏసీ బ్యాంకట్ హాల్ ప్రారంభం

### లాంఛనంగా ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**శంకర్‌పల్లి: ఆగస్టు 21: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైభవం ఏసి బ్యాంకట్ హాల్ ను బుధవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ బ్యాంకట్ హాలు ను పుర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకట్ హాలు యజమానులు పురం గోపికృష్ణ, ముత్తంగి రాజశేఖర్ లను ఎంపీ, ఎమ్మెల్సీ అభినందించారు. హాలు యజమానులు ఎంపీ, ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు రాజేశ్వర్, కుటుంబ సభ్యులు పురం లక్ష్మీనారాయణ, మాజీ



ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, పురం రామకృష్ణ, పురం వంశీకృష్ణ, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రష్మిక పెర్ఫార్మెన్స్ సీక్రెట్ ఇదేనా?



నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. నేడు పాన్ ఇండియాలో నీరాజనాలు అందకుంటుంది. అనుకోకుండా హీరోయిన్ అయి అంతకు మంచి గొప్ప ఫలితాలు సాధిస్తుంది. కాలం కలిసొస్తే అన్ని కాళ్ల దగ్గరకే వచ్చి చేరతాయి అన్న దానికి రష్మికని ఓ ఉదాహరణగా చెప్పొచ్చు. తాజాగా ఈ బ్యూటీ యాక్టింగ్ కి సంబంధించి తన సక్సెస్ సీక్రెట్ ని కూడా రివీల్ చేసింది. 'నటన పరంగా ఎప్పటికప్పు కొత్త సవాళ్లు ఎదురవుతేనే మేలు జరుగుతుంది. మొదట ఇంత కష్టమైన పాత్ర నేను ఎలా చేస్తాను అన్న భయం ఎదురవుతుంది.

ఆ తర్వాత అంతే ధీటుగా ఆ సవాళ్లను స్వీకరించి ముందుకెళ్లిపోతా. ఇలా మొండిగా వెళ్లడానికి ఓ కారణంగా ఉంది.

నటన పరంగా నేను ఎక్కడా చదువుకోలేదు. ఎవరు నాకు ట్రైనింగ్ ఇచ్చింది కూడా లేదు. నాకు తెలిసిందల్లా దర్శకుడు చెప్పింది చేసుకుంటూ వెళ్లిపోవడమే.

నా తొలి సినిమా నుంచి ఇప్పటివరకూ అదే అనుసరిస్తున్నా. అందువల్లే నేను చేసిన ప్రతీ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తిండిపోతుంది. నాతో పాటు ప్రయాణం చేస్తుంటుంది. ఒక పాత్ర నుంచి మరో పాత్రకు ట్రాన్సపర్మేషన్ సమయంలో ఆహార్యం.. ఆ తర్వాత హవభావాలు కొంత వరకూ మార్పు తీసుకొస్తాయి.

ఎలాంటి పాత్ర చేసినా మనసు పెట్టి చేస్తాను. కష్టం అని భావించిన చాలా తక్కువ సందర్భాల్లోనే . అలాంటి పరిస్థితి ఎదురైతే ఇబ్బందిగా అనిపించినా నాలో నేను సర్ది చెప్పుకుని ముందుకెళ్లిపోతుంటా. అలాంటి సందర్భాలు చాలానే ఉన్నాయి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ టాలీవుడ్..బాలీవుడ్ ని కలిపి దున్నేస్తోన్న సంగతి తెలిసిందే. రెండు భాషల్లోనూ వరుసగా సినిమాలు చేస్తూ రేంజ్ అంతకంతకు పెంచుకుంటుంది. ముఖ్యంగా బాలీవుడ్ పై ఎక్కువగా దృష్టి పెట్టి పనిచేస్తోంది. హిందీ సినిమాలకు డేట్లు కేటాయించిన తర్వాత మిగతా సినిమాలకు స్పేస్ కల్పిస్తుంది. అయితే తెలుగులో బడా హీరోల చిత్రాల్లో అవకాశాలు వస్తే మాత్రం చాకచక్యంగా వ్యవహరిస్తుంది. ఏమాత్రం నెగిటివిటీ రాకుండా చూసుకుంటుంది. ప్రస్తుతం 'పుష్ప-2'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

# ఆ రెండు నిర్మాణ సంస్థలదే అప్పర్ హ్యాండ్!




టాలీవుడ్ హీరోల్ని ఆ రెండు సంస్థలు ఖబ్జా చేస్తున్నాయా? భారీ పారితోషికాలు ఆఫర్ చేసి మిగతా సంస్థల్ని మ్యూట్ చేసేలా! బిజినెస్ స్ట్రాటజీని అనుసరిస్తున్నాయా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. టాలీవుడ్ కి ఆ రెండు సంస్థలు ఉవ్వెత్తున దూసుకొచ్చాయి. వస్తూనే స్టార్ హీరోల్ని టార్గెట్ చేసాయి. భారీ పారితోషికాలు ఆఫర్ చేసాయి. అడ్వాన్స్ ల రూపంలో భారీగా చెల్లించాయి. అదీ ఓ ప్యాకేజీ లెక్కల్లో ఆఫర్ చేయడంతో హీరోలు సైతం ఆ రెండు సంస్థలకే లాక్ అవుతున్నారు.హీరోలతో మంచి స్నేహ వాతావరణం పెరిగినా దాన్ని ఎన్ క్యాష్ చేసుకోవాలని చూడలేదు. తమ్ముడు తమ్ముడే..పేకాట పేకాటే అన్న చందంగా వ్యవహరిచి వ్యాపారాన్ని...స్నేహాన్ని ఏ నాడు ముడి పెట్టలేదు. అందుకే ఆ రెండు సంస్థలు ఇప్పుడు మిగతా సంస్థలకు గట్టి పోటీగా..కాదు కాదు ఏక పక్షంగానే హీరోల్ని లాక్ చేస్తున్నాయని ఫిలిం సర్కిల్స్ లో గట్టిగా వినిపిస్తున్న మాట.

ప్రస్తుతం టాలీవుడ్ హీరోలంతా ఆ రెండు సంస్థల్లోనే ఎక్కువగా సినిమాలు చేస్తున్నట్లు లైనప్ చూస్తే కనిపిస్తుంది. అప్ కమింగ్ ప్రాజెక్ట్ లు సైతం అవే సంస్థల్లో లాక్ అయినట్లు సమాచారం. రానున్న నాలుగైదేళ్లకు తగ్గ ప్రాజెక్ట్ లకు సంబంధించి హీరోల డేట్లు సదరు సంస్థలు లాక్ చేసాయని ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది. అవి 100- 50 కోట్ల ప్రాజెక్ట్ లు కాదు ఏకంగా. 200 కోట్ల ప్రాజెక్ట్ లు అని సమాచారం.

వాటికి సంబంధించి డైరెక్టర్లను ఎంపిక చేయడమే పెండింగ్ అని తెలిసింది. ఇక్కడే సదరు రెండు సంస్థలు తెలివిగా..చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. సీనియర్ దర్శకుడు అనే మాటని పక్కనబెట్టి ట్యాలెంటెడ్ మేకర్స్ కి మాత్రమే అవకాశాలు కల్పించాలని ధృడంగా సంకల్పించినట్లు తెలిసింది. కొత్త వారైనా విషయం ఉన్న దర్శకులకు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారుట. లాంగ్ టైమ్ ఉంది కాబట్టి సమయం పట్టినా తెలివైన సామర్థ్యం గల దర్శకుల్ని తీసుకోవాలని వెయిట్ చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ రెండు సంస్థలు ఇలా హీరోల్ని లాక్ చేయడం వల్ల మిగతా నిర్మాణ సంస్థలు ఇబ్బంది పడుతున్నట్లు...సదరు నిర్మాతలు ఆ రెండు సంస్థలపై గుసాయిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. వాళ్ల వేగానికి ఎలాగైనా అడ్డకట్ట వేయాలని మరోవైపు సీరియస్ గా ప్రణాళికలు రచిస్తున్నట్లు వినిపిస్తుంది. మరి బ్రేక్ వేస్తారా? వేయగలరా? అన్నది చూడాలి. ఏది ఏమైనా తాజా బిజినెస్ సినారీలో ఆ రెండు సంస్థలదే అప్పర్ హ్యాండ్ గా కనిపిస్తుంది.

# నవ్వు వ్యాధితో అనుష్క ఇబ్బంది



ఇటీవల కాలంలో రకరకాలు వ్యాధులు వెలుగు చూస్తున్నాయి.. ఈ కొత్త తరహా రోగాలు సెలబ్రిటీలకు రావడంతో త్వరగానే ఈ రోగాలు పాపులర్ అవుతున్నాయి.. ఇప్పటి వరకు నవ్వు దివ్య ఔషధం అను కుంటన్న వాళ్లకు టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి షాక్ ఇచ్చింది. ఆ నవ్వుతోనే తాను చాలా ఇబ్బంది పడుతున్నానంటూ వాపోయింది.. నవ్వు ఆపుకోలేని ఒక విచిత్రమైన సమస్యతో తాను ఉన్నట్లు పేర్కొంది.. ఒక్కసారి నవ్వితే కనీసం 10 నుంచి 15 నిమిషాల పాటు ఆమె నవ్వుతూనే ఉంటానని ఓ ఇంటర్వ్యూలో ఆమే స్వయంగా వెల్లడించింది. తాను నవ్వడం ప్రారంభిస్తే షూటింగ్ ను కాసేపు ఆపేస్తారని అనుష్క తెలిపారు. తాను అటూ, ఇటూ తిరుగుతూ నవ్వుతూ ఉంటానని చెప్పారు. ఈ నవ్వు ఎందుకు వస్తుందో కూడా తనకు అర్థం కావడం లేదంటున్నది జేజమ్మ..

# ఇంటర్మీడియట్ తోనే అమ్మడు 13 కోట్లు ఆస్తి!



ముంబై బ్యూటీ ఆదాశర్మ సుపరిచితమే. హార్ట్ ఎటాక్ సినిమాతో టాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై కొన్ని సినిమాలు చేసింది. కానీ తెలుగులో నిలదొక్కుకోలేకపోయింది. దీంతో బాలీవుడ్, శాండిల్ వుడ్, మాలీవుడ్ అంటూ అన్ని భాషల్ని చుట్టేసింది. %-%ది కేరళ స్టోరీ%-తో అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. అప్పటి నుంచి నటిగా బిజీ అయింది. ప్రస్తుతం అవకాశం వచ్చిన అన్ని భాషల్లోనూ కొనసాగుతోంది. కానీ ఇంత వరకూ చాలా మందికి తెలియని విషయం ఏంటంటే? ఆదాశర్మ పెద్దగా చదువుకోలేదు. కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే చదువుకుంది. చదువుపై ఆసక్తి లేకపోవడంతోనే అమ్మడు అటువైపు వెళ్లలేదు. చుదువు పూర్తి చేసిన తర్వాత సినిమాల్లోకి వెళ్లమని తల్లిదండ్రులు చెప్పినా? అమ్మడు వాళ్ల మాటను పెడ చెవిన పెట్టి ఇండస్ట్రీకి వచ్చేసిందిట. అలా నటి కావడంతోనే అమ్మడు ఇప్పటివరకూ 13 కోట్ల రూపాయల ఆస్తిని కూడడెట్టిందిట. - అంతా తాను సినిమాల్లోకి వచ్చిన తర్వాత సంపాదించిన మొత్తం అంట. సినిమాల ద్వారా వచ్చిన ఆదాయం, ప్రకటనలు, సోషల్ మీడియా ప్రమోషన్లు ఇలా 14 ఏళ్ల సినీ ప్రయాణంలో సంపాదించిన సంపాదన అది. తాను ఉద్యోగం చేసినా ఇంతవరకూ అన్ని కోట్లు సంపాదించేది కాదని తెలుస్తోంది. అసలు ఇంటర్మీడియట్ తో ఉద్యోగం రావడమే కష్టం. సంపాదన మాట దేవుడెరుగు. కొన్ని నెలల క్రితం, దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటికి మారిన సంగతి తెలిసిందే. ఇంటర్ తర్వాత నటనతో పాటు డ్యాన్స్ పాఠాలకు సంబంధింకి క్లాస్ లు తీసుకుంది. కథక్ నృత్యంలో శిక్షణ పొందింది. విక్రమ్ భట్ '1920'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. తన మొదటి సినిమాలోనే స్ట్రాంగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఆ తర్వాత మరో రెండు హిందీ సినిమాలు చేసి టాలీవుడ్ కి వచ్చింది.

# రవితేజ హీరోయిన్‌కు లక్కీ ఛాన్స



టాలీవుడ్‌లో హీరోయిన్‌గా సక్సెస్ కావాలని చాలా మంది అందాల భామలు ఆశిస్తూ ఉంటారు. అయితే వారిలో కొంత మందికి మాత్రమే స్టార్ ఇమేజ్ వస్తుంది. చాలా మంది భామలు ఇలా వచ్చి అలా మాయం అయిపోతారు. కొంత మంది అడపాదడపా సినిమాలు చేస్తూ సరైన బ్లాక్ బస్టర్ కోసం వెయిట్ చేస్తూ ఉంటారు. ఒక్క పెద్ద సినిమా పడితే కచ్చితంగా తమ ఫేట్ మారిపోతుందని ఆశపడుతూ ఉంటారు. అలా తన అందంతో టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ కావాలని ఆశ పడుతున్న అందాల భామ దక్ష నగార్కర్. ఈ అమ్మడు ఏకేరావ్ పీకే రావ్ అనే సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత తేజ దర్శకత్వంలో హెూరాహెూరీ అనే సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చింది. అయితే ఆ మూవీ డిజాస్టర్ కావడంతో నెక్ట్స్ సినిమా కోసం మూడేళ్ళు వెయిట్ చేసింది. మళ్ళీ హుషారు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ సక్సెస్ అందుకుంది. ఆ తరువాత ప్రశాంత్ వర్మ జాంబీరెడ్డి సినిమాతో మరో హిట్ ని ఖాతాలో వేసుకుంది. ఈ రెండు చిన్న సినిమాలే కావడంతో ఆశించిన హైప్ అయితే దక్షకి రాలేదు. నాగార్జున బంగార్రాజు సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ గా ఆమె కనిపించింది. ఇప్పుడు రవితేజ రావణాసుర మూవీలో లీడ్ రోల్ లో నటిస్తుంది. ఈ సినిమాపై దక్ష చాలా హెూప్స్ పెట్టుకుంది. దీంతో కచ్చితంగా సక్సెస్ అందుకుంటానని భావిస్తుంది. దీంతో పాటు ఈ మధ్య ఆమె పెద్ద ప్రాజెక్ట్స్ కి కమిట్ అయినట్లు తెలుస్తుంది. బడా నిర్మాణ సంస్థల్లో కాస్తా పేరున్న ప్రాజెక్ట్స్ కి ఇప్పటికే సైన్ చేసిందనే మాట వినిపిస్తుంది. ఈ అమ్మడు ఇన్స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా హాట్ ఫోటోలతో సందడి చేస్తుంది. అందాలని ఆరబోస్తూ హాట్ కాస్ట్యూమ్స్ తో వినోదాన్ని అందిస్తుంది. ఇక ఈమె అందాన్ని గుర్తించి టాలీవుడ్ దర్శకులు ప్రస్తుతం అవకాశాలు ఇస్తున్నారనే టాక్ ఇప్పుడు వినిపిస్తుంది.